# కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భిక్కనూరులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ తునికి వేణు, బీఆర్ఎస్ నాయకులు

భిక్కనూరు/మాచారెడ్డి/దోమకొండ/కామారెడ్డిరూరల్/బీబీపేట్, నవంబర్ 7 : సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ భిక్కనూరులో స్థానిక సర్పంచ్ తునికి వేణు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, భిక్షపతి, మైసయ్య, కార్యకర్తలు రాజేందర్, శశికుమార్, సురేశ్, పరశురాం, బాల్‌రాజు, గణేశ్, చంద్రం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. మాచారెడ్డి మండలం గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో సర్పంచ్ హంజీనాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, భాస్కర్, హన్మాండ్లు, ప్రకాశ్, అబ్దుల్‌ఖాన్, అజీజ్, శ్రీరాంలు పాల్గొన్నారు.

దోమకొండతోపాటు అంచనూర్, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. దోమకొండలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కలిసి ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలం శాబ్దీపూర్ గ్రామంలో సర్పంచ్ పస్తం మాదమ్మ పరశురాం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించా రు. బీబీపేట్‌తోపాటు మాందాపూర్, యాడారం, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్, మల్కాపూర్, కోనాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







దోమకొండ, శాబ్దీపూర్, మల్కాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

మాచారెడ్డి, నవంబర్ 7 : కామారెడ్డిలో గురువారం నిర్వహించే సీఎం సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పగడాల బాల్‌చంద్రం తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గురువారం సీఎం కేసీఆర్ నామినేషన్ వేసిన అనంతరం బహిరంగ సభ ఉంటుందని, ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరై సీఎం కేసీఆర్ కు ఘనస్వాగతం పలకాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.

## వాహన తనిఖీల్లో నగదు స్వాధీనం



వాహన తనిఖీల్లో నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు

భిక్కనూరు, నవంబర్ 7 : భిక్కనూరు టోల్ గేట్ వద్ద మంగళవారం వాహన తనిఖీల్లో భాగంగా లక్షా 3 వేల రూపాయలు నగదు పట్టుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎన్నిక విధుల్లో భాగంగా పోలీసులు తనిఖీల్లో హైదరాబాద్‌కు చెందిన వినయ్‌కుమార్ వాహనాన్ని తనిఖీ చేయగా లక్షా 3 వేల రూపాయలు లభించాయని, వాటికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, నవంబర్ 7 : రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధమవుతూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల పరిశీలకులు అజయ్ వినాయక్, దీపక్ మిశ్రా, ఆర్ బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజన్ కుమార్, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో సమావేశంలో వికాస్ రాజ్ దిశా నిర్దేశం చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధూ శర్మ, అదనపు కలెక్టర్ చంద్రమోహన్, నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవీఎంలను సర్దుబాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. నవంబర్ 18న రెండో దశ ఈవీఎంల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ మాట్లాడుతూ.. ఈ నెల 15 న నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థులకు గుర్తులు కేటాయించి బ్యాలట్ పేపర్ ముద్రణ, పోస్టల్ బ్యాలట్ పంపిణీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నోడల్ అధికారులు కిషన్, సురేందర్ కుమార్, సింహారావు, శ్రీనివాస్, మల్లికార్జున్ బాబు, శ్రీధర్‌రెడ్డి, సతీశ్ యాదవ్, శాంతికుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖాన తనిఖీ

భిక్కనూరు, నవంబర్ 7 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఓపీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అమ్మఒడి కార్యక్రమంలో భాగంగా దవాఖానకు వచ్చే గర్భిణులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయాలని, న్యూట్రిషన్ కిట్లు అందించాలని సూచించారు. ప్రసవాల కోసం ప్రైవేటు దవాఖానకు వెళ్లకుండా ప్రభుత్వ దవాఖానలోనే సుఖ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి యోమిమా, ఆరోగ్య విస్తీర్ణాధికారి వెంకటరమణ, ఫార్మసిస్ట్ వెంకటేశం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



భిక్కనూరులో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్‌సింగ్

## మూఢనమ్మకాలు సమాజానికి చేటు..



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డీఈవో రాజు

కామారెడ్డి, నవంబర్ 7 : మూఢనమ్మకాలు సమాజానికి చేటు చేస్తాయని డీఈవో రాజు అన్నారు. కామారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో దేవునిపల్లి లోని ఉన్నత పాఠశాలలో సదరన్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్-2023 జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 100 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రాజు హాజరై మాట్లాడారు. సైన్స్‌పై శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని అన్నారు. డీఎస్‌వో సిద్ధిరాంరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అనేక సైన్స్ కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేసినట్లు చెప్పారు. పల్వంచ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాకిషన్, జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణాకర్, టీబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాపురెడ్డి, ఎఫ్‌పీఎస్‌టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్, వాసు, శ్రీనివాస్, సురేశ్, మాధురి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## శాబ్దీపూర్‌లో వైద్య శిబిరం

కామారెడ్డి రూరల్, నవంబర్ 7 : కామారెడ్డి మండలం శాబ్దీపూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం నిజామాబాద్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పస్తం యాదమ్మ పరశురాం, మెడికవర్ దవాఖాన సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

కామారెడ్డి, నవంబర్ 7 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాకతీయ సాండ్ బాక్స్ దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్కిల్ ఇన్ విలేజ్ ప్రోగ్రాంలో భాగంగా బిసిలైన్ అసెస్మెంట్ నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ స్కిల్ ఇన్ విలేజ్ ప్రోగ్రాంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆంగ్ల భాష, జీవన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య, ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ రామకృష్ణ, కంప్యూటర్ డిపార్ట్‌మెంట్ రాంప్రసాద్, అధ్యాపకులు అనిల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ హౌస్‌పై రైతులకు అవగాహన

రాజంపేట్, నవంబర్ 7 : మండలంలోని బస్వన్నపల్లి గ్రామంలో ఖేతి సంస్థ ఆధ్వర్యంలో 100 మంది రైతులకు గ్రీన్ హౌస్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. గ్రీన్ హౌస్‌తో కలిగే ఉపయోగాలను వివరించారు. గ్రీన్ హౌస్ వాడకంతో కీటకాల నుంచి పంటలను రక్షించుకోవచ్చని తెలిపారు. రైతులకు గ్రీన్ హౌస్ ధర రూ.1,16,000 కాగా ఈ గ్రీన్ హౌస్‌ని ఖేతి సంస్థ వారు 52 శాతం సబ్సిడీతో రూ.49,500 చిన్న, సన్నకారు రైతులకు అందించనుందని ఖేతి సంస్థ జోనల్ మేనేజర్ విఠల్ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సుప్రజ్యోతి, ఏఈవోలు శిల్ప, మౌనిక, సంస్థ ప్రతినిధులు రాజు, ప్రభు, కిరణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.